నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం 18 డిసెంబర్ 2023 | MONDAY, DECEMBER 18, 2023 | BHADRADRI KOTHAGUDEM | పేజీలు : 8 PAGES



# వామనావతారంలో రాములోరు

- దర్శించుకొని పరవశించిపోయిన భక్తులు
- వేద మంత్రోచ్చారణల నడుమ స్వామివారికి హారతులు
- నేత్రపర్వంగా తిరువీధి సేవ
- మిథిలా స్టేడియంలో అలరిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు

-మధ్య పేజీలో..



కొత్తగూడెం రైతుబజార్‌లో కూరగాయల విక్రయాలు చేస్తున్న వ్యాపారులు

# కూరగాయలు పిరం

- కార్తీకమాసం వెళ్లినా తగ్గని ధరలు
- చికెన్ రేటును మించిన కూరగాయల రేట్లు
- పెదవి విరుస్తున్న పేద, మధ్యతరగతి ప్రజలు
- టమాట, పచ్చి మిర్చి కొనుగోలు చేస్తున్న పరిస్థితి
- మార్కెట్‌లో ధరల పెరుగుదలను పట్టించుకోని అధికారులు

-మధ్య పేజీలో..

కూరగాయల రేట్లు మండిపోతున్నాయి. సామాన్యులు మార్కెట్‌కు వెళ్లి ఆకు కూరలు, కూరగాయలు కొనాలంటే ధరలు దడ పుట్టిస్తున్నాయి. చికెన్ రేటుకన్నా కూరగాయల ధరలు మించిపోవడంతో ప్రజలు పచ్చి మిర్చి, టమాట కొనుక్కొని ఇంటిబాట పట్టాల్సి వస్తోంది. కార్తీక మాసం వెళ్లినా కూరగాయల ధరలు మాత్రం తగ్గలేదు. మిజ్‌గాం తుపాన్ ప్రభావంతో కూరగాయల పంటలు దెబ్బ తినడం కూడా ధరల పెరుగుదలకు కారణంగా తెలుస్తోంది. మధ్యతరగతి ప్రజలు కొందరు చేసేది లేక పచ్చడి మెతుకులతోనే భోజనం చేయాల్సిన పరిస్థితి నెలకొంది. వాస్తవానికి చలికాలంలో కూరగాయల ధరలు అందుబాటులో ఉండడంతో మార్కెట్లు, రైతు బజార్‌లు జనంతో కిటకిటలాడుతాయి. కొనుగోలుదారులతో సందడిగా ఉంటాయి. కానీ.. సంబంధిత శాఖ అధికారులు ధరల పెరుగుదలపై పట్టించుకోకపోవడంతో వ్యాపారులు రేట్లు పెంచి కూరగాయలను విక్రయిస్తున్నారు.

*- భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 17 (నమస్తే తెలంగాణ)*



# భద్రాచలంలో రెండో వారధి పనులను సత్వరం పూర్తి చేయాలి

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- వారం రోజుల్లో పనులను ప్రారంభించకపోతే తీవ్ర పరిణామాలు

8వ పేజీలో



రెండో వారధి పనులను కలెక్టర్, ఎస్పీలతో కలిసి పరిశీలిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

# సత్తుపల్లిలో గ్రంథాలయ భవనం ప్రారంభం

8వ పేజీలో..

- పూజల్లో పాల్గొన్న ఎంపీ బండి, ఎమ్మెల్యే రాగమయి



గ్రంథాలయ భవనాన్ని సంస్థ అధికారులకు అప్పగిస్తున్న ఎంపీ బండి పార్థసారథిరెడ్డి

# అభాగ్యులకు అమ్మ

- 14 ఏండ్లుగా సేవలందిస్తున్న ట్రస్ట్
- వందలాది మందికి ఆర్థిక సాయం
- స్ఫూర్తి రగిలిస్తున్న చిరు వ్యాపారులు

-మధ్య పేజీలో..



పేదింటి ఆడపిల్ల పెళ్లికి తాళిబొట్టు అందిస్తున్న సభ్యులు

సరిగ్గా ఇదే డిసెంబర్ నెల.. రాత్రివేళ ఓ చెట్టుకింద ముసలవ్వ చలికి వణుకుతున్నది. ఆ సీన్ చూసి చలించిపోయారు నలుగురు యువకులు. ఇటువంటి అభాగ్యులు, అనాథలను ఆదుకోవాలని నిర్ణయించుకున్నారు. తమ చేతనైన సాయం చేయాలని మరో 8 మంది స్నేహితులతో కలిసి ట్రస్ట్ ఏర్పాటు చేశారు. రూ.4 లక్షలు కూడబెట్టి దాని వడ్డీతో బాధితులకు సాయం చేస్తూ అండగా నిలుస్తున్నారు. ఇతరుల్లో స్ఫూర్తి రగిలిస్తున్నారు. 14 ఏండ్లుగా పరులకు సేవలందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. నిధి చిన్నదే కావచ్చు.. కానీ పదిమందికి సహాయం చేయాలనే వారి ఆశయం గొప్పది. చిమ్మచీకట్లో చిరుదీపం వెలిగించిన 'అమ్మ' పబ్లిక్ చారిటబుల్ ట్రస్ట్ గురించి తెలుసుకుందాం. *– ఇల్లెందు, డిసెంబర్ 17*